ప్రజాశక్తి

బుధవారం 23 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

అద్దె బస్సులతో ఆర్‌టిసి కుదేలు

- మూడేళ్లుగా నిలిచిన నియామకాలు
- తాత్కాలిక డ్రైవర్లతో నెట్టుకొస్తున్న అధికారులు
- గ్యారేజీల్లో పాత బస్సులతో కార్మికుల కుస్తీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఆర్‌టిసిలో కొత్త బస్సులు రాకపోవడం, పాత బస్సులకు తరచూ మరమ్మతులు గురికావడంతో డ్రైవర్లకు బస్సు నడపటం కత్తిమీద సాముగా మారుతోంది. జిల్లాలో అధ్వాన రహదారులతో పలు మార్గాల్లో డ్రైవర్లు, ప్రయాణికులు నరక యాతన చూస్తున్నారు. 2020 జనవరి 1న ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనమైన తర్వాత ఉద్యోగులకు, ప్రయాణికులకు పెరిగిన సౌకర్యాలు నామమాత్రంగా ఉన్నాయన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. డిపోల్లో సాంకేతిక సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. ప్రయాణికులను భద్రంగా గమ్యస్థానాలకు చేరాల్సిన బస్సుల్లో ప్రైవేటు డ్రైవర్లను వినియోగిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. కొత్త నియామకాలు లేవు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 100కి పైగా డ్రైవరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కండక్టర్లు, మెకానిక్‌లు, ఇతర సిబ్బంది దాదాపు 600 మందివరకు ఖాళీలు ఉన్నాయి. మూడేళ్లుగా అద్దె బస్సులు పెంచేస్తున్నారు. ప్రస్తుతం 320 అద్దెబస్సులు ఉండగా 760 ఆర్‌టిసి బస్సులు ఉన్నాయి. గతంలో 1100 బస్సులు వరకు ఉండేవి. వీటిసంఖ్య క్రమంగా తగ్గుతూ 760కి వచ్చాయి. మొత్తం బస్సుల్లో మూడో వంతు అద్దె బస్సులు ఉంటున్నాయి. అద్దె బస్సులకు కూడా కిలో మీటర్ల లక్ష్యం తప్ప ప్రయాణికులు ఉన్నారా? లేదా? అనేది పట్టించుకోవడం లేదు. చాలా ప్రాంతాలకు రాత్రి వేళ సర్వీసులను రద్దు చేశారు.

అద్దె బస్సులతో ఆర్‌టిసికి సొంతంగా డ్రైవర్లు అవసరం లేకుండాపోయింది. టిమ్ సర్వీసులు, నాన్‌స్టాప్‌లను పెంచడం ద్వారా శాశ్వత ప్రాతిపదికన కండక్టర్ల నియామకం నిలిపివేశారు. కేవలం నెలకు రూ.9 వేలతో యువతీ యువకులను తాత్కాలిక ప్రాతిపదికన కండక్టర్లును నియమిస్తున్నారు. ఆర్‌టిసి బస్సుల్లో సైతం శాశ్వత డ్రైవర్లు లేరు. ఆన్‌కాల్ డ్రైవర్లుగా అప్పటికప్పుడు ప్రైవేటు డ్రైవర్లను తీసుకుంటున్నారు. ఎలాంటి శిక్షణ లేకుండా వీరికి ఆర్‌టిసి బస్సులను అప్పగించడం, వీరికి ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలో తెలియకపోవడంతో పలుమార్లు ఘర్షణలు జరుగుతున్నాయి. డిపోల్లోని గ్యారేజిల్లో టైర్ రీ ట్రేడింగ్ యూనిట్లలో సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన తీసుకుంటున్నారు. దీంతో కొన్ని బస్సులు తరచూ ప్రమాదాలకు గురిఅవుతున్నాయి.

ఆరేళ్లుగా ఆర్‌టిసిలో కొత్త బస్సులను కొనుగోలు చేయడం లేదు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికుల స్థానంలో కొత్త వారిని నియమించడంలేదు. అత్యవసరంగా అప్పటికప్పుడు తాత్కాలిక ప్రాతిపదికన కండక్టర్లు, డ్రైవర్లును నియమిస్తున్నారు. గుంటూరు- విజయవాడ, నర్సరావుపేట- గుంటూరు, చిలకలూరిపేట- గుంటూరు తదితర మార్గాల్లో నాన్ స్టాప్ సర్వీసులకు రూ.9 వేల వేతనంతో తాత్కాలిక సిబ్బందిని కండక్టర్లుగా

2లో

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా

1-7 తేదీల్లో విస్తృత ప్రచారాలు

సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అధిక ధరలకు వ్యతిరేకంగా వచ్చేనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకూ విస్తృత ప్రచారం కార్యక్రమాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పల్నాడు జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పైర్లు ఎండిపోతున్నాయని, సాగర్ నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. మిర్చి, వరి నారుమడులు, వరి నాట్లు వేసుకునేందుకు రైతులు

2లో

హుబ్లీ ఎక్స్‌ప్రెస్ బోగీలో పొగలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

విజయవాడ నుంచి హుబ్లీ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్‌లో ఒక బోగిలో మంగళవారం మధ్యాహ్నం పొగలు రావడంతో రైలు దాదాపు 40 నిమిషాలు గుంటూరు రైల్వేస్టేషన్‌లో నిలిచింది. పొగలను గమనించిన ప్రయాణికులు రైల్వే అధికారుల దృష్టికి తీసుకురావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు సాంకేతిక మరమ్మతులు చేసి పొగలను నియంత్రించారు. తరువాత రైలు హుబ్లీకి బయలు దేరి వెళ్లింది.

వైద్య పరీక్షలపై వివరాలు అడుగుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజల ముంగిటకే వైద్యం

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు ఇంటి ముంగిటకే అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం క్యాంపులు నిర్వహించాలని వైద్యారోగ్య శాఖ అధికారును గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఫిరంగిపురం మండలం మునగపాడులో ఫ్యామిలీ డాక్టర్ విధానం క్యాంపును, జిల్లా పరిషత్

2లో

బీసీలను విస్మరించిన చంద్రబాబు

బీసీ గర్జన సభలో పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాగేశ్వరావు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

బీసీలను నయ వంచనకు గురిచేసిన టిడిపి, జనసేన పార్టీలను తరిమేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరావు అన్నారు. పట్టణంలోని శరభయ్య గ్రౌండ్‌లో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన నియోజకవర్గం స్థాయి బీసీ గర్జన సభ మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి చంద్రబాబు బీసీలకు ఏం చేశారని ప్రశ్నించారు. బీసీలను ఓటు యంత్రాలుగానే చూసి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో బీసీ డిక్లరేషన్ హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేశారని చెప్పారు. 136 బీసీ సామాజిక తరగతులను గుర్తించి వారికోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. రాజ్యసభలో నలుగురు బీసీలు, లోక్‌సభలో ఏడుగురికి

2లో

రాజనారాయణ, నాగార్జున యాదవ్‌ను సత్కరిస్తున్న మంత్రులు

భారీగా నకిలీ సిగరెట్లు స్వాధీనం

ప్రజాశక్తి - మాచర్ల

విజిలెన్స్ సిఐ శ్రీహరి ఆధ్వర్యంలో పట్టణంలోని సిగరెట్ హోల్‌సేల్ వ్యాపారుల షాపులు, గోదాముల్లో అధికారులు మంగళశారం తనిఖీలు చేపట్టారు. పెద్ద మొత్తంలో నకిలీ సిగరెట్ల స్టాకులు పట్టుబడ్డాయి. నరసరావుపేట డివిజన్ పరిధిలోని ఐటిసి సేల్స్ ఎగ్జిక్యూటివ్ శివరామయ్య మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో కొంతమంది వ్యాపారులు నకిలీ సిగరెట్లను తెచ్చి విక్రయించి లాభాలు పొందుతున్నారని అన్నారు. వీటిని తాగడం వలన ప్రజలకు తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణాలతో వారు చెలగాటమాడుతున్నారని చెప్పారు. గతంలో చిలకలూరిపేటలోనూ తనిఖీలు చేసి నిల్వలను పట్టుకున్నామన్నారు. తాజా తనిఖీల్లో నలుగురు వ్యాపారుల షాపులు, గోదాముల్లో రూ.7 లక్షల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

సిపిఎం నాయకులు శివనాగేశ్వరావుకి మాతృవియోగం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

సిపిఎం జిల్లా నాయకులు కొత్త శివ నాగేశ్వరరావు తల్లి వెంకటరత్నం (85) అనారోగ్యంతో మంగళవారం ఉదయం నాగులపాడులోని తమ నివాసంలో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు కె.నాగేశ్వరావు, మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, నాయకులు డి.శ్రీనివాసరావు, సిహెచ్.యానాదులు, ఎం.రమణ, కె.బాబు, జి.రమేష్, యశ్వంత్ ఉన్నారు.

సీనియర్ సిటిజన్లు ప్రభుత్వాలను మార్చగలరు

ప్రజాశక్తి - గుంటూరు

సీనియర్ సిటిజన్లు తలచుకుంటే ప్రభుత్వాలను మార్చగలరని, వారి వల్ల కొన్ని ప్రభుత్వాలు పతనమయ్యాయని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గుంటూరులోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'వృద్ధులు గౌరవంగా బతికేలా చూడడం - సమాజం, ప్రభుత్వాల బాధ్యత' అంశంపై మంగళవారం సమావేశం నిర్వహించారు. నాయకులు ఎన్.తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో సీనియర్ సిటిజన్లు ఉండడమే నేరమన్నట్లు ప్రస్తుత పరిస్థితులున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో 14 కోట్లకుపైగా సీనియర్ సిటిజన్లు ప్రభుత్వాలపై ఆగ్రహంగా ఉన్నారని, అందుకే అన్ని రాజకీయ పార్టీలు సంక్షేమ పథకాలను తమ మేనిఫెస్టోల్లో ప్రకటించాలని భావిస్తున్నాయన్నారు. ప్రొఫెసర్ టివి రత్నారావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు బస్సు, విమాన ప్రయాణాల్లో రాయితీ కల్పించాలని, అందరికీ బీమా ఉండేలా ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం తిరుపతయ్యను సభ్యులు సత్కరించారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :మండలంలోని బ్రాహ్మనకోడూరులో మద్యాన్ని అక్రమంగా విసక్రయిస్తున్న మహిళను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) సిఐ సుకన్య, ఎస్ఐ గీతికి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆమె నుండి 37 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

మాట్లాడుతున్న ఆత్మ పిడి రామాంజనేయులు

వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి - తెనాలి

వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై మంగళవారం రైతులకు శిక్షణ నిర్వహించారు. గుంటూరు వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సంయుక్త ఆధ్వర్యంలో రూరల్ గ్రామం కొలకలూరు రైతు భరోసా కేంద్రం నిర్వహించిన రైతు శిక్షణా కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రామాంజనేయులు మాట్లాడుతూ వరిలో కలుపు యాజమాన్యము, సమగ్ర పోషక యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల నివారణా చర్యల గురించి అవగాహన కల్పించారు. డిఎపి, కాంప్లెక్స్ ఎరువుల వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. మొదటి దఫా ఎరువులతో పాటు ఎకరాకు 25 కిలోల పొటాష్, ఎరువులను తప్పని సరిగా వాడాలని సూచించారు. జీవన ఎరువుల ప్రాముఖ్యతను గురించి కూడా వివరించారు. బురద పదునులో రసాయన ఎరువులను వాడి, రెండు రోజుల తరువాత మరల నీటిని పెట్టుకోవాలని చెప్పారు.. రైతులు అడిగిన పలు సందేహాలను వారు నివత్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త (సస్య రక్షణ) ఎం. నగేష్, మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమ సాగర్, గుంటూరు జిల్లా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఎం.రాజవంశి, ఏఈఓ మోహన్, నాగరాజు పాల్గొన్నారు

బీసీలను విస్మరించిన చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం కల్పించారని, సత్తెనపల్లి నియోజకవర్గం నుండి నిమ్మకాయల రాజనారాయణను గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమించగా నాగార్జున యాదవ్‌కు ఉన్నత విద్యా అభివృద్ధి చైర్మన్‌గా నియమించారని వివరించారు. బీసీలను వలలో వేసుకోవడానికి చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా పరుగులు పెడుతున్నారని ఎద్దేవ చేశారు. అధికారంలో ఉండగా బీసీలను విస్మరించిన చంద్రబాబు ఇప్పుడు కపట ప్రేమ నటిస్తున్నారని, ఆయన్ను నమ్మొద్దని కోరారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి అండగా నిలవాలని కోరారు. అనంతరం రాజనారాయణ, నాగార్జున యాదవులను సత్కరించారు. కార్యక్రమంలో మంత్రి విడుదల రజిని, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, బి.మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు ఎన్.శంకర్రావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు యర్రం వెంకటేశ్వరరెడ్డి, టి.వెంట్రావు, యార్డు చైర్మన్

బాబురావు, సూరిబాబు, మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, డాక్టర్ గీత హాసంతి పాల్గొన్నారు.

1-7 తేదీల్లో విస్తృత ప్రచారాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంజన్లతో నీరు పెట్టుకోవాల్సి వస్తోందని, ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. మెడ మీద కత్తిలాగా వేలాడుతున్న విద్యుత్ బిల్లును పార్లమెంటులో ఆమోదిస్తే రైతులకు, అట్టడుగు వర్గాలకు ఇస్తున్న ఉచిత విద్యుత్తుకు విఘాతం ఏర్పడుతుందని, ఈ బిల్లును వ్యతిరేకించాలని రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిని కోరారు. దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక సంఘాల నాయకులతో ఢిల్లీలో గురువారం జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. కార్మిక, కర్షక ఐక్యతతో రెండవ దశ పోరాటానికి సంసిద్ధం కావాలని, నవంబర్ 27,28, 29 తేదీల్లో 72 గంటల పాటు అన్ని రాష్ట్ర కేంద్రాల్లో కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, ఎరువులు, పురుగు మందుల ధరలు తగ్గించాలని, సొసైటీల ద్వారా రైతులకు రుణాలివ్వాలని జరిగే మహోద్యమంలో కార్మిక, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతులు రూ.4.5 లక్షల కోట్ల అప్పులలో ఉన్నారని, వాటిని కేంద్రం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.11 లక్షల కోట్ల బకాయిలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం 60 కోట్ల రైతులకు సంబంధించిన రుణాలను రద్దు చేయడం కష్టమేమీ కాదన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని, నాగార్జునసాగర్ కుడి కాల్వకు నీటి విడుదల విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం విత్తనాలను సరఫరా చేయాలని కోరుతూ తీర్మానాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.గోపాలరావు, జి.రవిబాబు, ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు జి.బాలకృష్ణ, జి.ఉమశ్రీ, డి.విమల, డి.శివకుమారి, కె.హనుమంతురెడ్డి, జి.మల్లేశ్వరి, పి.మహేష్, ఎ.వీరబ్రహ్మం, కె.శివదుర్గారావు పాల్గొన్నారు.

అద్దె బస్సులతో ఆర్‌టిసి కుదేలు

(మొదటిపేజీ తరువాయి)

నియమిస్తున్నారు. చాలా ప్రాంతాలకు బస్సు సర్వీసులు రద్దు చేశారు. గతంలో మండల కేంద్రాలకు, ముఖ్య పట్టణాలకు 10-15 నిమిషాలకు ఒక బస్సు సర్వీసు ఉండేది. ఇప్పుడు కనీసం 30 నిముషాల నుండి గంటకు ఒక సర్వీసు చేశారు. గుంటూరు నుంచి అమరావతికి బస్సు లేదు. క్రోసూరు బస్సులే అమరావతి వారికి దిక్కయ్యాయి. గుంటూరు-తాడికొండ, ప్రత్తిపాడు, మేడికొండూరు, చెరుకుపల్లి, చేబ్రోలు, ఫిరంగిపురం ఇలా మండల కేంద్రాలకు ఎగువ పట్టణాలకు వెళ్లే బస్సులపైనే మండల కేంద్రం, పరిసర గ్రామాల ప్రజలు ఆధారపడాల్సి వస్తోంది.

బస్సులు సకాలంలో రాక ఎక్కువ మంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రధానంగా ప్రస్తుతం అనేక గ్రామాలకు ఆర్‌టిసి బస్సులు వెళ్లని పరిస్థితి ఉండగా ఆయా గ్రామాల్లో ప్రధాన రవాణా సాధనంగా ప్రజలకు ఆటోలే దిక్కుగా మారాయి. కొన్ని మండల కేంద్రాలకు జీపులు, టాటా మ్యాజిక్‌లు ఎక్కువగా రాకపోకలు కొనసాగిస్తున్నాయి.

తూతుమంత్రంగా శస్త్ర చికిత్సలు

కుటుంబ నియంత్రణ విభాగంలో మొక్కుబడి సేవలు

అధికారుల పర్యవేక్షణ లోపం - మహిళలకు శాపం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స లు తూతు మంత్రంగా సాగుతున్నాయి. ఈ విభాగంలో పనిచేసే వైద్యులు, సిబ్బంది పనితీరు సరిగా ఉండటం లేదు. రోగులను అవసరమైన సమయంలో శస్త్ర చికిత్సలు చేయకుండా కాలయాపన చేస్తూ పరోక్షంగా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లేలా చేస్తున్నారు. ఈ అంశంపై ఉన్నతాదికారులకు పలు ఫిర్యాదులు అందుతున్నాయి. ఇటీవల ఒక రోగికి గుండె జబ్బు ఉందని, ఇతర ఆరోగ్య సమస్యలు ఉండటం ఉందని వ్యాసెక్టమీ ఆపరేషన్ చేయమన్నా చేయలేదు.దీంతో ఆమె తిరిగి గర్భం దాల్చింది.వైద్యులు సకాలంలో ఆపరేషన్ చేయకపోవడం వల్ల గర్భం రావడం తో ఆమె అబార్షన్ చేయించుకున్నారు.

ఈ నెల ఒకటో తేది నుంచి ఇప్పటివరకు కేవలం 50 మాత్రమే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి. గతంలో రోజుకు నాలుగు వరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగేవి. గత కొంత కాలంగా రోజుకు కేవలం రెండు మూడు కంటే ఎక్కువ చేయడం లేదు. ఆపరేషన్ దియేటర్ లో రెండు మూడు టేబుల్స్ అందుబాటులో ఉన్నా ఆపరేషన్లు చేయలేక పోతున్నారు. ఆలస్యం చేయడం వల్ల దూరప్రాంతాల నుంచి వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గైనీకాలజీ, మత్తు వైద్యులు, టెక్నీషియన్లు.. సిబ్బంది ఉన్నా సమన్వయము లోపం వల్ల శస్త్ర చికిత్స లు జరగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ విభాగంలోఒక వైద్యుడు తరచూ శెలవులుపెడుతున్నారు. దీంతో ఆపరేషన్ లు చేసే సంఖ్య తగ్గుతున్నట్టు సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ గుర్తించారు. ఈ విభాగం లో చాలా రోజుల నుంచి ఒ పి లేదని ఆయన చెప్పారు.మహిళలకు అవసరమైన పరీక్షలు చేసి ఫిటినెస్ ఉంటే ఆపరేషన్ లు చేయాలనీ ఆయన సూచించారు. ఈ విభాగం లో వెంటనే ఒ పి ని ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ప్రతి రోజు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రతిరోజు ఆసుపత్రి కి ఆపరేషన్ చేయమని అడుగుతున్నా వైద్యులు పట్టించుకోక పోవడం తో రోగి కుటుంబ సభ్యులు ఆశ్రయించారని ఆయన చెప్పారు. సీరియస్ గా ఉన్న కేసులను ఛాలెంజ్ గా తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆపరేషన్ లు చేయాలని ఆయన సూచించారు.

కెఎల్‌యులో ఎస్ఎఇ కాలేజియేట్ చాప్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఎఇ) కాలేజియేట్ చాప్టర్‌ను ప్రారంభించినట్లు విభాగాధిపతి డాక్టర్ టి.విజయ్ కుమార్ మంగళవారం తెలిపారు. వాస్తవ ప్రపంచ ఇంజినీరింగ్ సవాళ్లతో నిమగ్నమవ్వడానికి, ఆటోమోటివ్ రంగంలో తాజా పురోగతులతో సిద్ధంగా ఉండటానికి విద్యార్థులకు సరైన వేదికను అందించడంలో ఎస్ఎఇ ఎంతో ముఖ్యమన్నారు. ప్రొఫెసర్ బి.నాగేశ్వరరావు, ప్రొఫెసర్ కెవి నరసింహారావు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలను ప్రారంభించడానికి, సమకాలీన ఇంజినీరింగ్ సవాళ్లను పరిష్కరించడానికి అకాడెమియా, పరిశ్రమల మధ్య సహకారం అవసరమని అన్నారు. ఎస్ఎఇ కాలేజియేట్ చాప్టర్ విద్యార్థులకు ఆటోమోటివ్ ఇంజనీరింగ్ పట్ల వారి అభిరుచిని అన్వేషించడానికి, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్క్ ను అందించడానికి ఒక వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్ ల్యాండ్‌స్కేప్ సవాళ్లకు వారిని సిద్ధం చేయడానికి వర్క్‌షాప్‌లు, సదస్సులు, పోటీలను నిర్వహించాలని ఎస్ఎఇ చాప్టర్ యోచిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రోఫెసర్ వైస్‌చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో డాక్టర్ టి.విజయ్ కుమార్ తదితరులు

రాజధానిలో అంధకారం

తుళ్లూరు లో చీకట్లో తిను బండారాలు విక్రయిస్తున్న వ్యాపారి

ప్రజాశక్తి - తుళ్లూరు :రాజధాని అమరావతి లోని తుళ్లూరు పరిసర గ్రామాల్లో మంగళవారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 8.15 గంటల సమయంలో కరెంట్ పోవడంతో గ్రామాల్లో అంధకారం నెలకొంది. సోమవారం రాత్రి కూడ ఇదే పరిస్థితి. గంటల కొద్దీ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఇంటి పనులు చక్కబెట్టుకొనే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ లేక పోవడంతో విద్యార్థులు ట్యూషన్‌ల నుంచి ఇంటి దారిపడుతున్నారు. రాజధానిలో వ్యవసాయ పనులు లేక ఉపాధి అవకాశాలు మృగ్యమై ప్రజల కొనుగోలు శక్తి అంతంత మాత్రంగా ఉందని, ఇది చాలదన్నట్లు కరెంట్ కూడా ఉండక పోవడం వ్యాపారాల నిర్వహణ పై పడుతోందని వ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చీకట్ల లోనే వ్యాపారాలు చేయాల్చి వస్తోందని అంటున్నారు. ఎప్పుడు కరెంట్ పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

కరెంట్ కోత..దోమల మోత.. :ఒక పక్క కరెంట్ కోత మరోవైపు దోమల మోతతో సతమత మవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వర్షాలతో దోమలు ఎక్కువయ్యాయని, కరెంట్ కూడా లేక పోవడంతో దిక్కుతోచడం లేదని అంటున్నారు. దోమల నివారణకు పెద్ద

ఎస్ఐ పోస్టులకు దేహదారుఢ్య పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ఈనెల 25 తేదీ నుండి ఎస్సై పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు జరిగే దేహ ధారుడ్య పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ మంగళవారం పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సిసి కెమెరాలు ఏర్పాటు, మరియు అభ్యర్థులకు కావలసిన మౌళిక సదుపాయాలు వంటి ఏర్పాట్లు పరిశీలించి, అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. పోలీసు నియామక పక్రియలో భాగంగా గుంటూరు రేంజ్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు పరీక్షలు జరగనున్నాయి. అదే విధంగా యస్ ఐ వ్రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జరిగే దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎఆర్ అడిషనల్ ఎస్‌పి కోటేశ్వరరావు,ఎఆర్ డిఎస్‌పి.చంద్ర శేఖర్ రావు, నగరం పాలెం సి ఐ హైమ రావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ బాల సుబ్రమణ్యం, ఆర్ ఐలు రాజారావు ,థామస్ రెడ్డి , రమేష్ కృష్ణన్, రాఘవయ్య పాల్గొన్నారు.

యువకుడు పై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పట్టణంలోని జానపాడు రోడ్డు నందు గల నీలిమ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంగణంలో వ్యక్తిపై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిడుగురాళ్ల పట్టణానికి చెందిన తోడేటి గోపి అనే యువకుడు జానపాడు రోడ్డులోని రెస్టారెంట్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంగణంలో మద్యం సేవిస్తూ ఉండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి గొడ్డలితో తలపై మెడపై నరిగారని ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన గోపిని స్థానికులు పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు తెలియజేశారు. పట్టణ ఎస్ఐ పవన్ కుమార్ వైద్యశాల వద్దకు చేరుకొని బాధితుడు నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం గోపి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని దాడికి గల కారణాలను చెబుతామని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి- తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని నవులూరు ఎంఎస్ఎస్ కాలనీలో ఓ యువకుడికి కరెంట్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. యువకుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బైలుపాటి కరుణాకర్ అనే యువకుడు కొరియర్ సర్వీస్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతని వయసు 19 సంవత్సరాలు. మంగళవారం వర్షం కురుస్తున్న సందర్భంలో ప్రక్కనే ఉన్న యువకుని బంధువుల ఇళ్ల కారుతుండటంతో పట్టా కప్పేందుకు రేకుల పైకి ఎక్కాడు. దీంతో అక్కడ ఉన్న విద్యుత్ హెవీ లైన్స్ ప్రమాదవశాత్తు తగిలి విద్యుద్ఘాతం సంభవించింది. యువకుడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన వీధిలో కరెంటు వైర్లు ఇళ్లపై గుండా వెళ్తున్నాయని వాటిని మార్పు చేయాలని గతంలో రెండు సార్లు అర్జీ ఇచ్చినప్పటికీ ఇంత వరకు సమస్య పరిష్కరించలేదని స్థానికులు తెలిపారు. ఈ కారణంగానే ప్రమాదం సంభవించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

అంతర్జాతీయ జానపద కళా దినోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

అంతర్జాతీయ జానపద కళా దినోత్సవాన్ని మంగళవారం స్థానిక కొత్తపేటలోని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. పట్టణానికి చెందిన అభ్యుదయ కళా సమితి, బొల్లిముంత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం కార్యదర్శి గరికపాటి సుబ్బారావు మాట్లాడుతూ కోడి కూసింది మొదలు రాత్రి నిద్రించేంతవరకు శ్రమజీవుల సమైక్య గళంలో జానపదాలు వినిపిస్తాయని, ముఖ్యంగా పల్లెల్లో ఆ సోయగమే వేరని అన్నారు. జానపదాలలో సంగీతం, సాహిత్యం, లయ, ఆహార్యం అన్ని ఉంటాయన్నారు. జానపదాలలో 150 కళ రూపాలు ఉన్నాయన్నారు. రచయిత లలితానంద ప్రసాద్ మాట్లాడుతూ ప్రాంతాలవారీగా భాషలకు అనుగుణంగా జానపదాలు ఉంటాయని అన్నివేళలా శ్రోతలను ప్రేక్షకులను అలరించటమే జానపదాల ప్రత్యేకతగా చెప్పారు. కార్యక్రమంలో హరికథ బుర్రకథ కళాకారిణి బెజ్జంకి నాగమణి, వాల్మీకి విజయలక్ష్మి విజయదుర్గ, శారదా చలపతి, టిజేయం రావు, అయినాల మల్లేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, శ్రీదేవి పాల్గొన్నారు.

జానపదాలు ఆలపిస్తున్న కళాకారులు

రైలు ఎక్కబోయి మహిళ మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రైల్వే స్టేషన్‌లో రన్నింగ్ ట్రైన్ ఎక్కబోయి మహిళ మృతి చెందింది. పాత గుంటూరు ఫాతిమా వీధికి చెందిన కళావతి(55) మంగళవారం లింగంపల్లి- విశాఖపట్నం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రన్నింగ్ ట్రైన్ ఎక్కబోయి కాలు జారి ఫ్లాట్ఫామ్‌కి ట్రైన్‌కి మధ్యలో ఇరుక్కుంది. తోటి ప్రయాణికులు స్పందించి ఆమెను బయటకు తీసి సిపిఆర్ చేసినా ప్రాణాలు దక్కలేదు. ఆమెతో పాటు ఉన్న కుమారుడు కన్నీరు మున్నీరు అయ్యాడు.

నోటీసు ప్రకటన
నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
క్రెడిటర్ ఐ.పి. నెం. 51/2023

బిట్వీన్
నాయుడు నటరాజ శేఖర్ అండ్ 21 అదర్స్
... పిటీషనర్లు
వర్సెస్
1.కోడె మస్తాన్‌రావు తండ్రి వెంకట్రామయ్య @ వెంకటరావు, హెచ్/ఓ ఇర్లపాడు, అప్పాపురం గ్రామం.
2. కోడె వెంకట్రామయ్య @ వెంకటరావు తండ్రి : వెంకట అప్పయ్య, హెచ్/ఓ ఇర్లపాడు, అప్పాపురం గ్రామం.
3. గిరిజవోలు శివాజీ, తండ్రి : సత్యనారాయణ, గణపవరం గ్రామం.
4. గిరిజవోలు సత్యనారాయణ, తండ్రి : మస్తాన్, గణపవరం గ్రామం.
5. గుమ్మడి సతీష్, తండ్రి : అప్పారావు, హెచ్/ఓ ఇర్లపాడు, అప్పాపురం గ్రామం. ..... రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు పిటీషన్‌లోని 22 మంది క్రెడిటారులు కలిసి ఇందలి రెస్పాండెంట్లు ఐన 1 టు 5 వారులపై ఐపి దాఖలు చేయగా, వీరు కాకుండా ఇంకను ఎవరైనా ఉన్నయెడల పై కోర్టుఎదుట ది. 06-09-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా కానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదాతేది: 06-09-2023

బి.సురేష్‌కుమార్,
పిటీషనర్లు తరపు న్యాయవాది,
నరసరావుపేట.
సెల్ : **89198 79977**

CHANGE OF NAME

I, **ALKA RAKESH MALU (Old Name), W/o. RAKESH MALU,** R/o. 13-4-29, Gunturuvari Thota, 3rd Lane, Guntur, Andhra Pradesh, Pin: 522001, Changing my name from **ALKA RAKESH MALU (Old Name)** to **ALKA MALU (New Name)** hence forth be known as **ALKA MALU** for all purposes.

పాస్‌పోర్ట్ పోయినది

నేలటూరి సాయి శైలేంద్ర S/o శాంతయ్య అను నేను పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణం నాగార్జున నగర్ D.No. 5-13-20/3 లో నివాసం ఉంటున్నాను. నేను ఈ నెల 15 న (15-08-2023) ఒరిజినల్ పాస్ పోర్ట్ ను (No.6844392) వ్యక్తిగత పనులపై నరసరావుపేట వచ్చిన నేను ప్రకాష్ నగర్ నుండి మోర్ సెంటర్ లోని జిరాక్స్ షాప్‌కు వెళుతుండగా ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింది చిరునామాలో లేదా ఫోన్ నెం.లో తెలుపగలరు.

ఇట్లు.
నేలటూరి సాయి శైలేంద్ర S/o శాంతయ్య,
D.No: 5-13-20/3, నాగార్జున నగర్,
సత్తెనపల్లి పట్టణం, పల్నాడు జిల్లా.
Cell .No.9052352393.

IN THE COURT OF THE MACT CUM XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA

O.P.NO **720** OF **2023**

Between :
Shaik Aafrin & Others
...Petitioner
AND
Bellaram Lalu Bude & Others
...Respondents

To.,
1. Bellaram Lalu Bude, S/o Mehabu Subhani, Age: 33 Years, Occ. Motor cycle Rider R/o: 13-10-10/5, Islampet, Narsaraopet, Guntur, A.P.-522601.
...R1
2. Shaik Peeravali, S/o Dastagiri, Age Major, Occ. Motor cycle Owner, R/o 13-7-8/9, Near: Maseed Narasaraopet, Palnadu - 522601
...R2

Whereas the above named petitiners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to **05-09-2023** for your appearance, you are required to appear before Hon'ble Court at 10.30 am on the above date either in person or through an advocate, failing which the matter will bw decided exparte.

//BY ORDER OF THE COURT//

C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No.: 36/1#3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39
Cell : 9440039530

IN THE COURT OF HON'BLE XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD

MVOP.No.**82** OF **2023**

Between :
Mutluri Bhulaksml & 3 others
...Claim Petitioners
And
Istela Sudhkar & 4 others
...Respondents

To
R-2. Kalepalli Chinna Gangadhar Rao s/o. K.V.Apparao, Aged abour:: 40 years, Occupation : Owner of the crime vehicle of Hire RTC bus Bearing No: Bearing No: AP 07 TF5300 R/o. # 1-19-105, Barampet, Narasaraopet, Guntur District-AP

Sir, Whereas the above named plaintiff has filed the above said MVOP seeking for motor acident claim compensation against you and others in respect of injuries sustained by him. The Hon'ble court posted the matter on 07-07-2023 at 10.30.am for your appearance.

Therefore, you are hereby requested to appear before the Hon'ble XI addl. chief judge court at: Hyderabed,-T.S. at **10.30.**am on **04-09-2023** either in person or through your counsel duly instructed. otherwise the matter will be heard and decided exparte in your absence.

(By order of the court)
ANAJAIAH KANDULA
R.MALLESHWARI
Advocates
H.No.3-1-694 Road No.6, Kakathiya Colony, L.B.nagar, Hyderabad.
Ph. 9949059075
Counsel for petitioners

IN THE COURT OF HON'BLE XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD

MVOP.No. **83** OF **2023**

Between :
Mutluri.Bhulaksml & Another
...Claim Petitioners
And
Istela Sudhkar & 4 others
...Respondents

To
R-2 Kalepalli Chinna Gangadhar Rao S/o. K.V.Apparao, Aged abour :: 40 years, Occupation : Owner of the crime vehicle of Hire RTC bus Bearing No: Bearing No:AP 07 TF5300 R/o. #1-19-105, Barampet, Narasaraopet, Guntur District-AP

Sir, Whereas the above named plaintiff has filed the above said MVOP seeking for motor acident claim compensation against you and others in respect of injuries sustained by him. The Hon'ble court posted the matter on 07-07-2023 at 10.30.am for your appearance.

Therefore, you are hereby requested to appear before the Hon'ble chief judge court at: hyderabed,-T.S. at 10.30.am on 04-09-2023 either in person or through your counsel duly instructed. otherwise the matter will be heard and decided exparte in your absence.

(By order of the court)
ANAJAIAH KANDULA
R.MALLESHWARI
Advocates
H.No.3-1-694 Road No.6, Kakathiya Colony, L.B.nagar, Hyderabad.
Ph. 9949059075
Counsel for petitioners

ఆపిల్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక యాపిల్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్లో మంగళవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. తొలుత విద్యార్థులు పట్టణంలో ర్యాలీ చేశారు. చైర్మన్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యాసంస్థను ప్రారంభించిన నాటి నుండి సమిష్టి కృషితో మంచి ఫలితాలను ఆపిల్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్స్ సాధిస్తున్నాయన్నారు. ప్రతి ఏడాది పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టు విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించి తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యతో పాటు సామాజిక అవగాహన, మానవతా విలువలు పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు.

డిఆర్‌ఎంను కలిసిన ఎంపీ

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ట్రాఫిక్, రైల్వే గేట్లు తదితర సమస్యలపై నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసిపి నాయకులు నూరి ఫాతిమాతో కలిసి మంగళవారం గుంటూరు రైల్వే డిఆర్‌ఎం రామకృష్ణను కలిశారు. నెహ్రూ నగర్ ఆర్‌యుబి సంజీవయ్య నగర్, రెడ్డిపాలేనికి సంబంధించి ఆర్‌ఒబి అభివృద్ధి పనులపై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్.అజయ్, మార్కెట్ శ్రీను, పి.అంబేద్కర్, వై.రవి, డి.వంశీ, ఎ.రాజు, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో నివాసితులకు పట్టాలు

- సత్తెనపల్లి నియోజకవర్గ సమీక్షలో కోరిన మంత్రి రాంబాబు
- ప్రతిపాదనలు పంపిస్తే న్యాయం చేస్తామన్న పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరు నాగేశ్వరరావు
- పెదకూరపాడులో పనుల కోసం నిధులు కోరిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమిష్టి బాధ్యతతో కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ మేరకు మంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో అధికారులతో మంగళవారం సమీక్షించారు. ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, ఇందుకు నియోజకవర్గాల వారీగా సమీక్షించాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని చెప్పారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో తొలిసారిగా సత్తెనపల్లిలో సమీక్షిస్తున్నామన్నారు. మంత్రి రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో జిల్లా పరిషత్, దేవాదాయ భూముల్లో 50-60 ఏళ్ల నుండి ప్రజలు ఇళ్ళు నిర్మించుకుని నివశిస్తున్నారని, వారికి నామమాత్రపు ధరకు రెగ్యులరైజషన్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. పాతబస్టాండ్‌లో 7.8 ఎకారాల సోలస ఆంజనేయ స్వామి దేవాలయ భూముల్లోనూ 50-60 ఏళ్లుగా భవనాలు నిర్మించుకుని ఉంటున్నారని అన్నారు. నామమాత్రపు ధరకు వారికి రెగ్యులరైజషన్ చేస్తే లబ్ధిదారులకు మేలు జరగటంతో పాటు దేవాదాయ శాఖకు ఆదాయం వస్తుందన్నారు. దీనిపై దేవాదాయ శాఖ జిల్లా అధికారి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయ భూములను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని, దీనికి సంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని వివరించారు. ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ దేవాదాయ భూములు, జిల్లా పరిషత్ భూములపై ప్రతిపాదనలు పంపించాలని, మంత్రి మండలిలో తీర్మానం చేసి నిర్వాసితులకు మేలు చేస్తామని అన్నారు. నాడు-నేడు రెండో దశ పనులు, ఆర్ అండ్ బి, గృహ నిర్మాణం, విద్యుత్, సమస్యలపై చర్చించగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంలో రెవిన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వచ్చిన ప్రతి దరఖాస్తునూ పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుతో సావదానంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జెసి శ్యామ్ ప్రసాద్, డిఆర్‌ఒ వినాయకం, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ, డిఇఒ శ్యామ్యూల్, డిఆర్‌డిఎ పీడీ బాలు నాయక్, డిపిఒ భాస్కర్‌రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్‌ఇ రాజానాయక్, జిల్లా వ్యవసాయాధికారి మురళి, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ జి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసరావు, ఆర్‌డిఒ రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాగేశ్వరరావు

సమస్యలకు 15 రోజుల్లో పరిష్కారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు నియోజకవర్గంపై నిర్వహించిన సమీక్షలో పలు అంశాలను ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తెచ్చారు. ఇళ్ల స్థలాలు అందని పేదలు ఇంకా ఉన్నారని, వారికి మంజూరు చేయాలన్నారు. ఒక్క ఇల్లు కూడా మంజూరు కాని పది గ్రామాల్లోని అర్హులతో పాటు అన్ని గ్రామాల్లో అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సొంత స్థలాలు ఉండి ఇళ్లు నిర్మించుకోదలచిన 2894 మందికి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అత్యవసర పనుల నిమిత్తం డీఎంఫ్ నిధులు రూ.3 కోట్లు ఇవ్వాలని కోరారు. అచ్చంపేట మండలం సంద్రతండాకు సిమెంట్ రోడ్డు వేయడానికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని, ఎమ్మాజీగూడెం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద పెండింగ్‌లో ఉన్న రూ.25 కోట్లు విడుదల చేయాలని, బెల్లంకొండ మండలం రామాంజనేయపురంలో సిమెంట్ రోడ్లు, బోర్లు వేయడానికి అనుమతులివ్వాలని కోరారు. నియోజకవర్గంలో జగనన్న లేఅవుట్ల అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఫిల్టర్ బెడ్స్ నిర్మాణం కోసం నిధులు, సీపీఎస్ స్కీమ్ మెయింటెనెన్స్ కోసం నిధులు, జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. 75 తాళ్లూరు నుంచి తమ్మవరం వరకు, అచ్చంపేట మండలం మాదిపాడు నుంచి పులిచింతల డ్యామ్ వరకు పంచాయతీ రాజ్ తారు రోడ్లు నిర్మాణానికి నిధులివ్వాలన్నారు. కొన్ని గ్రామాల్లో శ్మశానాలకు స్థలం కేటాయించాలని కోరారు. మాదిపాడుకు మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చింతపల్లిలో నిర్మించాలన్నారు. లంక భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అచ్చంపేట మండలం కొండూరులో చెరువు భూమిలో వ్యవసాయం చేసుకుంటున్న వారికి, చామర్తి రోడ్డు డొంకలో ఇళ్లేసుకుని ఉంటున్న వారికి, క్రోసూరు మండలం అందుకూరులో దేవాదాయ భూమిలో ఇళ్లేసుకుని ఉంటున్న వారికి పట్టాలివ్వాలని కోరారు. క్రోసూరు పాలిటెక్నిక్ కాలేజీ ప్రహరీతో పాటు లెవలింగ్‌కు నిధులివ్వాలని కోరారు. ఓటీఎస్ స్కీమ్ కింద డబ్బు కట్టిన వారికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అంగన్‌వాడీ, అదనపు తరగతి గదుల నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. మంత్రి స్పందిస్తూ తమ పరిధిలో ఉన్న సమస్యలకు 15 రోజుల్లో పరిష్కరిస్తామని, మిగతావాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు.

ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

నరసరావుపేటలోని అనన్య ఆస్పత్రిలో వేడుకలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పల్నాడు రోడ్‌లో ఉన్న అనన్య హాస్పటల్స్ అధినేత, సింగరాజు ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. భారీకేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆస్పత్రిలో వికలాంగులు, వృద్ధులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించగా విశేష ఆదరణ లభించింది. 200 మందికి పైగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సింగరాజు ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన రక్తదాన సిబిరంలో 50 మందికిపైగా విద్యార్థులు, చిరంజీవి అభిమానులు రక్తదానం చేయగా వీరికి డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ విద్య దంపతులు ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ భవిష్యత్‌లో అనన్య హాస్పిటల్, సింగరాజు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డిబిహెచ్‌పిఎస్ అధ్యక్షులు డాక్టర్ జి.రమేష్ కుమార్, నవ భారత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.కృష్ణమూర్తి, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు పి.సునీల్, నవ భారత దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు వై.కృష్ణ, గంగయ్య, బి.శ్రీనివాసరెడ్డి, ఎ.జిలాని, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అచ్చంపేట

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు అచ్చంపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షులు టి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంధం కోటేశ్వరావు పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. చిరంజీవి క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగారని అభిమానులను సంపాదించుకున్నారన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో, వ్యక్తిగతంగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డి.అనంతరామయ్య, కె.వీరాంజనేయులు, ఎన్.ప్రసాదు, టి.కోటి, జి.మురళి, జి.సాంబశివరావు, కె.రమేష్, వై.శీను, ఎన్.వెంకటేశ్వరరావు, పి.నరసింహస్వామి, జి.పాండా, కె.ఆంజనేయులు, ఎం.జనార్ధన్‌రావు, స్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

నటనే కాకుండా సేవా కార్యక్రమాల్లోనూ స్టార్ రేటింగ్‌తో చిరంజీవి తెలుగు ప్రజల్లో మెగాస్టార్‌గా నిలిచారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. మంగళవారం మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సంపత్ నగర్‌లో మెగా అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేదవారికి దుప్పట్లను పంపిణీ చేశారు. చిరంజీవి స్వశక్తితో తెలుగు సినీ ఇండస్ట్రీలో తిరుగులేని హీరోగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారన్నారు. విభిన్నమైన తన నటనతో, డాన్స్, ఫైట్స్‌తో తెలుగు సినిమా ఖ్యాతిని దేశం నలుమూలలా వ్యాప్తి చేశారని చెప్పారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్‌ల ద్వారా సేవలోనూ తనకు సాటిలేరని నిరూపించారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జి.నాగరంగమణి, రమేష్, టి.హనుమాయమ్మ, యోగేశ్వరరావు, కె.శ్యామ్ శేఖర్, ఖాజామొహిద్దీన్, టెంట్ హౌస్‌బాబు, మస్తాన్‌వలి, ఎ.రమేష్ పాల్గొన్నారు.

గుంటూరులో దుప్పట్లు పంపిణీ చేస్తున్న మేయర్

అచ్చంపేటలో కేకును కట్ చేస్తున్న అభిమానులు

వేద సీడ్స్ కార్యాలయంలో

గుంటూరులోని వేద సీడ్స్ కార్యాలయంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ పర్యవేక్షణలో చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద సీడ్స్ హెచ్ఆర్ మేనేజర్ తోట రంగారావు, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అడపా శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. తోట రంగారావు మాట్లాడుతూ సినీరంగంలో తిరుగులేని మహోన్నత వ్యక్తి చిరంజీవి అన్నారు. పేద ప్రజలకు, సినీ అభిమానులకు ఆయన ఎన్నో పనులు చేపట్టారన్నారు. 45 ఏళ్ల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని శిఖరాగ్ర స్థాయికి చేరారన్నారు. అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తనిధి కేంద్రం, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాల ద్వారా యువతను సేవా మార్గంవైపు నడిపించారన్నారు. కార్యక్రమంలో శివరామకృష్ణ, జి.సతీష్‌కుమార్, జి.మనోహర్‌రెడ్డి, టి.శ్రీనివాసరావు, ఐ.వెంకటేష్, కె.నరేంద్రబాబు పాల్గొన్నారు.

కేకును కట్ చేస్తున్న వేద సీడ్స్ ఉద్యోగులు

ప్రజాశక్తి
గుంటూరు 5
బుధవారం 23 ఆగస్టు 2023

25న గుంటూరులో బివిఆర్ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 25వ తేదీ గుంటూరులో జరిగే సిపిఎం పొలిట్బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొనే సభను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపిచ్చారు. మంగళవారం రాత్రి తాడేపల్లి సుందరయ్యనగర్‌లో జరిగిన సిపిఎం విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి స్థానిక ఐద్వా నాయకులు కె.ఉషారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న మంటల పాపం బిజెపిదేనని ఆనాడు కౌరవ సభలో పాంచాలిని వస్త్రాభరణం చేస్తే ఈనాడు బిజెపి అభినవ కౌరవులు మహిళలను వివస్త్రలను చేసి నడిరోడ్డులో ఊరేగించి అత్యాచారాలు చేశారని అన్నారు. మణిపూర్‌లో దారుణాలు జరుగుతుంటే ప్రధానమంత్రి విదేశీ పర్యటనలు చేయాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. దేశ విదేశాలు తిరిగి రావడానికి సమయం ఉన్న ప్రధానికి దేశంలో జరిగిన ఆకృత్యాలపై మాట్లాడటానికి వంద రోజులు పట్టిందని ఎద్దేవా చేశారు. కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టి మణిపూర్‌ను రావణకాష్టం చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడైనా జరగవచ్చన్నారు. అవిశ్వాసం పెట్టేంత వరకు నోరు మెదపని ప్రధాని దేశానికి అవసరమా అని ప్రశ్నించారు. ధరలు పెరుగుతున్నాయని, ప్రజల ఆదాయాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీని చంపిన గాడ్సే విగ్రహాన్ని పార్లమెంట్‌లో పెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదానీ అక్రమ సంపాదన గురించి నోరు మెదపని మోడీ ప్రతిపక్షాలపై ఇడిని ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే ప్రచారోద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టె కరుణాకరరావు, గాదె సుబ్బారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు పి.గిరిజ పాల్గొన్నారు. పిఎన్ఎం రాష్ట్ర నాయకులు జగన్ మణిపూర్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై గేయాలు ఆలపించారు.

సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

మాట్లాడుతున్న పాశం రామారావు

తెనాలి మండలంలో ప్రచారం చేస్తున్న సాంబిరెడ్డి తదితరులు

ప్రజాశక్తి - తెనాలి

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తోందని సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 25న గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆయన రూరల్ ప్రాంతం కఠెవరం, ఎరుకలపూడి గ్రామాలలో మంగళవారం పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతారన్నారు. ప్రజలు విశేషంగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. కరపత్రాల పంపిణీలో కె.తారకేశ్వరరావు, షేక్ మస్తాన్, షేక్ అబ్దుల్ గఫూర్, షేక్ ఖాదర్, టీకా ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఈనెల 25వ తేదీన గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పిలుపునిచ్చారు. మండలంలోని నిడమర్రు లో సిపిఎం సీనియర్ నాయకులు కట్టెపోగు నాగేశ్వరరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పాల్గొని మాట్లాడుతూ సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సభ నిర్వహించనున్నట్లుగా తెలిపారు. గుంటూరులో సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న బీవీ రాఘవులు పాల్గొనే సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రవి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు నాయకులు గైరుబోయిన నాగేశ్వరరావు, కే బుల్లబ్బాయి, కుంపటి వీరయ్య, నాగరాజు, సిరిబాబు, మరియదాస్, నానయ్య తదితరులు పాల్గొన్నారు.

25న తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

విజయవంతం చేయాలని నాయకుల పిలుపు - పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పోరాటాల పురిటి గడ్డ పెదనందిపాడులో ఈనెల 25వ తేదీ ఉదయం తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ సందర్భంగా ప్రచార పోస్టర్లను మంగళవారం పెదనందిపాడు విజ్ఞాన కేంద్రంలో పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుంటూరు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ పాశం రామారావు మాట్లాడుతూ 25వ తేదీన విజ్ఞాన కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ బివి రాఘవులు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు, లావు వెంకటేశ్వర్లు కల్లూరు నాగేశ్వరరావు కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు ముద్దన రాఘవయ్య, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి నర్రా బాలకృష్ణ, ఉపాధ్యాయ ఉద్యమ నాయకురాలు తేళ్ల వినోద, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్ తదితరులు పాల్గొంటారు రన్నారు. ఈప్రాంత ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువకులు, మేధావులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కమిటీ నాయకులు దోప్పులపూడి రమేష్ , కాకుమాను నాగేశ్వరరావు, గారపాటి రమేష్, కాపు వెంకట సుబ్బారావు, చుక్క యానాదులు, మద్దూరి రమణ, కొలకలూరి బాబు ,యశ్వంత్ ,షేక్ గాలిబ్, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

ఉపకరణాల పంపిణీలో ఎంఈఓ లక్ష్మీనారాయణ, సిబ్బంది

స్థానిక బాలాజీరావుపేట భవిత సెంటర్ లో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మంగళవారం మానసిక వైకల్యం కలిగిన ఆరుగురు విద్యార్థుల ఐక్యూ లెవెల్స్ పెంచేందుకు దోహదపడే బోధన పరికరాలను పంపిణీ చేశారు. మండల విద్యాధికారి డాక్టర్ ఎం లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సంక్షేమం కోసం భవితా కేంద్రం ద్వారా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, విద్యార్థులకు వివిధ రకాల కౌన్సిలింగ్, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరఫీ శిక్షణలతో పాటుగా మానసిక వైకల్యం ఉన్న ఆరుగురు విద్యార్థుల ఐక్యూ పెంచే విధంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ఒక్కో కిట్ ఖరీదు పదివేల రూపాయలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం మానసిక వైకల్యం ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, టిఎల్ఎం ద్వారా విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా బాలాజీరావుపేట మున్సిపల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్, భవితా కేంద్రం ఉపాధ్యాయినులు వై.రజనీ కుమారి, డి సునీత , జయమ్మ పాల్గొన్నారు.

గుంటూరులో ప్రపంచ శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ఎన్టిఆర్ స్టేడియం నుండి మదర్ థెరిసా విగ్రహం వరకు మంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. యోగా గురువు కాలిశెట్టి కోటేశ్వరరావు జెండా ఊపి శాంతిరాలీని ప్రారంభించారు. శాంతి సమాజ స్థాపనే మానవత ధ్యేయమని చైర్మన్ పావులూరి రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక అధ్యక్షులు వి. లక్ష్మణ రెడ్డి, మానవత ప్రెసిడెంట్ పి. విమల కుమారి, జాయింట్ సెక్రటరీ లక్ష్మి సాంబ్రాజ్యం, ట్రెజరర్ టీవీ సాయిరాం, డైరెక్టర్ వి నాగిరెడ్డి, డైరెక్టర్ ఉప్పల సాంబశివ రావు , డైరెక్టర్ రామ బ్రహ్మం, డైరెక్టర్ ఎన్. సాంబశివరావు, సదాశివరావు, శివ కుమారి , తిరుపతి రెడ్డి, సత్య నారాయణ, చక్కా సత్య నారాయణ రాష్ట్ర జీవన్ దాన్ చైర్మన్ సీతా మహా లక్ష్మి , మానవత సభ్యులు, ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్, జుబిలేషన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు :అసెంబ్లీలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎం రవి, ఎం భాగ్యరాజు డిమాండ్ చేశారు. మంగళవారం పారిశుధ్య కార్మికుల విస్తృత సమావేశం మల్కాపురంలో జరిగింది. రవి, భాగ్యరాజు మాట్లాడుతూ ట్రిబుల్ ఎస్ కంపెనీ వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఈఎస్ఐ కార్డులు ఇవ్వలేదని, 18 మంది కార్మికులు ఈఎస్ఐ డబ్బులు కట్టి కూడా ప్రైవేట్ హాస్పిటల్లో వేల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించు కోవాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు. పిఎఫ్ కూడా ఆరు నెలలు పెండింగ్ ఉందని అన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు జమ చేయాల్సి ఉండగా రెండో నెల వస్తున్నప్పటికీ జీతాలు జమ కాక కార్మికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వెంటనే ఈఎస్ఐ కార్డు,పిఎఫ్, జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎం రవి

సామూహిక సెలవు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి మంగళగిరి

ఈనెల 24వ తేదీన మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనుటకు కార్మికులకు సామూహిక సెలవు ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి ఎస్ ఎస్ ఛంగయ్య, అధ్యక్షురాలు వెంగమ్మ, యూనియన్ నాయకులు కే నాగరాజు, మంగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ పారిశుధ్య కార్మికులను, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు కోరారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని సీతానగరం, శ్రీ కృష్ణ మందిరం మస్టర్ పాయింట్స్ వద్ద కార్మికులతో గ్రూప్ సమావేశాలు నిర్వహించారు.

యానిమేటర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెదకాకాని : యానిమేటర్ల సమస్యలు పరిశీలించాలని కోరుతూ యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పెదకాకాని మండలం ఏపీఎం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాల పరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 10000 వేతనాన్ని ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ధరల క్రమంగా 26000 కనీస వేతన ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యానిమేటెర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు. యానిమేటర్ల సమస్యలపై ఈనెల 23 నుండి 30 వరకు జరిగే యానిమేటర్ల ప్రచార యాత్ర కార్యక్రమంలో యాని మేటర్ లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మేడికొండూరులో

ప్రజాశక్తి - మేడికొండూరు

యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని 14 గ్రామాలకు చెందిన డ్వాక్రా సంఘాల యానిమేటర్ల పలు రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం తాసిల్దార్ శ్రీనివాస్ శర్మ కు, ఎంపీడీవో ప్రభాకర్ రావుకు, వెలుగు ఏపిఎం విజయభారతికు ఇచ్చారు. కార్యక్రమంలో కే కనకదుర్గ , వై సుజాత , ఉడతా భాగ్యలక్ష్మి, శిరీష, ప్రసన్న, ఎస్ శ్రీదేవి, వై శ్రీదేవి, మౌనిక, దోప్పలపూడి జ్యోతి, హసీనా, ఎస్ శిరీష, పర్వీన్ , మహమ్మదా తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న మేయర్, తదితరులు

ప్రజాశక్తి వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ సంచికలను గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు మంగళవారం స్థానిక సంపత్ నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల పక్షంగా నిరంతరం వార్తా రచన చేస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న ప్రజాశక్తి దినపత్రికి పాఠకులకు ఈ సందర్భంగా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, ప్రజాశక్తి జిల్లా ఇన్‌చార్జి సిహెచ్.శంకర్, సిటీ ఇన్‌చార్జ్ కె.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యాపీఠం కోర్సుల్లో ప్రవేశం పొందండి

పల్నాడు డిఇఒ, ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నమోదులో భాగంగా స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో ఏపీ ఓపెన్ స్కూల్ కోర్సులలో ప్రవేశం పొందే అభ్యాసకులు ఏపీ ఆన్‌లైన్ ద్వారా గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశ దరఖాస్తు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యాసకులు ప్రవేశ నమోదుకు సంబంధించిన సమాచారం కొరకు www.apopenschool.apgov.in నందు సందర్శించాలన్నారు. ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌ను గుర్తించి ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలలో సెలవు రోజులలో అభ్యాసకులకు 30 ముఖాముఖి తరగతులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తరగతులు నిర్వహించబడతాయన్నారు. ప్రాక్టికల్స్‌కు అదనంగా మరో 20 రోజులు ఇంటర్మీడియట్ తరగతులు ఉంటాయని చెప్పారు. అక్టోబర్ మొదటివారం నుండి స్టడీ సెంటర్ నుండి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. స్టేట్ కో-ఆర్డినేటర్ ఎన్.అక్బర్‌అలీ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 31, గవర్నమెంట్ కళాశాలలో 9, ప్రైవేట్ కళాశాలలో 15 గుర్తింపు పొందిన ఇన్స్టిట్యూషన్లు, ఎ1 సెంటర్లు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. అపరాధ రుసుం లేకుండా ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా అభ్యాసకులు 5 ఏళ్లలో 9 సార్లు పరీక్ష రాసే అవకాశం కల్పించామన్నారు. ఇంటర్ పరీక్షలు రాసే అభ్యర్థులు 10 తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. ఒకేడాది వ్యవధి ఉంటే 5 సబ్జెక్టులు ఒకేసారి రాసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఒక ఏడాది వ్యవధి లేకపోతే 4 సబ్జెక్టులు రాసుకునే అవకాశం ఉంటుందని, 2వ ఏడాది మిగిలిన ఒక సబ్జెక్టు రాసుకోవచ్చని , 5 ఏళ్లలో ఉత్తీర్ణత కాకపోతే తిరిగి కొత్తగా అడ్మిషన్ పొందవలసి ఉంటుందని వివరించారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశమన్నారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ రెగ్యులర్ విద్యా సర్టిఫికెట్‌తో సమానమని చెప్పారు. జిల్లా అధికారులంతా వారి వారి పరిధిలో అభ్యాసకులను గుర్తించి ఎస్ఎస్సి ఇంటర్ తప్పిన విద్యార్థులను వెంటనే ఏపీ ఓపెన్ స్కూల్‌లో మీ పరిధిలోగల ఏ1 సెంటర్‌లో చేర్పించాలని ఆదేశించారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు స్వచ్ఛంద విద్యాసంస్థల ప్రతినిధులు చొరవ తీసుకొని విద్యార్థులు ప్రవేశాలు పొందేలా చూడాలన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న డిఇఒ శామ్యూల్

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఓటరు పరిశీలనలో అవకతవకలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కారంపూడి

ఓటరు పరిశీలన జరిగా జరగడం లేదని, అవకతవకలపై విచారణ చేయించాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. పరిశీలన, ఓటర్ల తొలగింపు, చేర్పులు ఏకపక్షంగా సాగుతున్నాయని చెప్పారు. దీనిపై తాము పరిశీలన చేస్తామని తహశీల్దార్ చెప్పారని నాయకులు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జి.సురేష్‌యాదవ్, కె.బాలకృష్ణ, టి.మస్తాన్‌జాని, కె.ప్రభాకర్, సిహెచ్.శ్రీను, కె.మహేష్, పి.లక్ష్మయ్య, బాలునాయక్ ఉన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపిడిఒ శివసుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సమావేశం ఉండటంతో సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో వైసిపి హవా కొనసాగింది

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

ఇటీవల పంచాయతీ ఉప ఎన్నికల్లో వైసిపి హవా కొనసాగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏదో మార్పు జరిగినట్లు చంద్రబాబునాయుడు, లోకేష్ మాట్లాడుతున్నారని, టిడిపి, జనసేన రెండు పార్టీలు కలిపి గెలిచిన స్థానాలు నామమాత్రమేనని అన్నారు. తాజా ఫలితాలు వైసిపి పట్ల ప్రజలకున్న అభిమానాన్ని తెలుపుతున్నాయని అన్నారు. చంద్రబాబునాయుడు, ఆయన సోషల్ మీడియా, ప్రచార సాధనాలు చేస్తున్న ప్రచారం అంతా అసత్య ప్రచారమని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ స్థానాల్లో వైసిపి గెలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో ఫాగింగ్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కొంత కాలంగా విజయపురిసౌత్ ప్రజలు దోమలతో అల్లాడుతున్నారు. ఇది గమనించిన ఎంపిపి బూడిద మంగమ్మ తనయుడు శ్రీనివాసరావు స్పందించారు. తన సొంత నిధులతో గ్రామంలో మంగళవారం ఫాగింగ్ చేయించారు. పాఠశాలలు, కాలేజీలు, కార్యాలయాలు వీధులల్లో ఫాగింగ్ చేయిస్తున్నారు.

రూ.913 కోట్లతో పిడుగురాళ్ల అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రచారంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణాన్ని రూ.913 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక 19వ వార్డులో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పల్నాడు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులను వైసిపి ప్రభుత్వం చేసిందన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో గత ప్రభుత్వంలో పది శాతం అభివృద్ధి పనులు కూడా జరగలేదని, బైపాస్ నిర్మాణం పదేళ్లలో 10 శాతం కూడా పూర్తి చేయలేకపోయారని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేసిందని చెప్పారు. మరో రెండు నెలల్లో బైపాస్ పూర్తి చేస్తామన్నారు. అందని ద్రాక్షలా ఉన్న వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చామని, 500 పడకల వైద్యశాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిపై చర్చకు రమ్మంటే టిడిపి నాయకులు రాలేదని ఎద్దేవ చేశారు.

వాలంటీర్ల జిల్లా అధ్యక్షులు రంజిత్‌కుమార్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల్లో ఆయా జిల్లాకి సంబంధించి వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా వై.రంజిత్ కుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి సురేష్‌బాబు అందజేశారు. రంజిత్ కుమార్‌ను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కె.సుబ్బారావు, వైస్ చైర్మన్ జలాలుద్దీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, నాయకులు గఫార్, జి.పవన్‌రెడ్డి, ఎం.సుధీర్ పాల్గొన్నారు.

ధ్రువపత్రం అందుకుంటున్న రంజిత్‌కుమార్

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

సాయం అందిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి 6వ వార్డులో అగ్నిప్రమాద బాధితులను టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును బాధితుడు షేక్ పెద్ద జాన్‌ను అడిగి తెలుసుకుని నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎమ్మెస్సార్ ఆంజనేయులు, టిడిపి పట్టణ అధ్యక్షులు కె.రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ టి.అంబికా, నాయకులు ఎన్.కార్తీక్ నాగరాజు, హరేకృష్ణ పాల్గొన్నారు.

హైమావతి అంత్యక్రియల్లో..

ప్రవాసాంధ్రుడు, గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) మిలీనియమ్ బ్లాక్ నిర్మాత డాక్టర్ పొదిల ప్రసాద్ తల్లి హైమావతి సోమవారం గుంటూరులో మృతి చెందారు. అంత్యక్రియలను మండలంలోని ఫణిదంలో మంగళవారం నిర్వహించారు. హైమావతి భౌతికకాయాన్ని కన్నా లక్ష్మీనారాయణ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాయితీపై డ్రోన్లు

ప్రజాశక్తి - రెంటచింతల

పురుగు మందులను సులభంగా పిచికారి చేసుకోవడానికి వీలుగా ప్రభుత్వం రాయితీపై డ్రోన్లను సరఫరా చేస్తోందని మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి తెలిపారు. రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ కిసాన్ డ్రోన్ల సాయంతో పురుగుమందుల పిచికారి సులభంగా చేసుకోవచ్చన్నారు. ఎకరా పొలంలో పిచికారికి కేవలం 20 నిమిషాలు పడుతుందని అన్నారు. 12 లక్షల ఖరీదు చేసే ఈ డ్రోన్‌ను 50 శాతం రాయితీపై గిరిజనులకు అందిస్తున్నట్లు తెలిపారు. వీటి కోసం ఇంటర్ లేదా డిగ్రీ, వ్యవసాయ పాలిటెక్నిక్ చేసిన రైతులు రైతు భరోసా కేంద్రాలు లేదా వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

వాహనాల రద్దీ - పెరిగిన కాలుష్యం

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో వాహనాల రద్దీ పెరిగింది. దీంతోపాటు కాలుష్యమూ పెరుగుతోంది. ప్రధానంగా క్రోసూరు-అమరావతి రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. ఇది చిన్న రోడ్డు కావడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. ఈ క్రమంలో ఒకేచోట ఎక్కువ వాహనాలు నిలవడం వల్ల పొగ, దుమ్ము ఎక్కువగా వెలువడుతూ స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇదే పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే శ్వాసకోశ వ్యాధులూ రాకమానవు. విద్యాసంస్థల బస్సులు, వివిధ పనులు, ఉద్యోగాలకు వెళ్లి వచ్చే వేళలైన ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటే ఈ సమస్య కొంత తగ్గుతుందని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 23 ఆగస్టు 2023

గర్భిణుల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మాతమరణాలు నివారించేందుకు గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్‌లో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి మాత మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో గత ఏప్రిల్ నుండి జూన్ వరకు నుదురుపాడు, మంగళగిరి, పెదనందిపాడు, పొన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఐదు మాత మరణాలపై సంబంధిత వైద్య

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

అధికారులతో, బాధితుల బంధువులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పరిరక్షించేందుకు, వారు సుఖంగా ప్రసవించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను సక్రమంగా అవలు చేయాలన్నారు.గర్భిణీ స్త్రీలు ప్రసవాల కోసం (అత్తింటి నుండి పుట్టింటికి) వెళ్ళినప్పుడు వారు నివసించే ప్రాంతంలోని వైద్య అధికారులు అక్కడ ఉన్న వైద్య అధికారులకు సమాచారం అందించడంతో పాటు వారు రెగ్యులర్‌గా అక్కడ వైద్య సేవలు పొందేలా సమన్వయం చేసుకోవాలన్నారు.మాత మరణాలపై కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో ఇదే తరహాగా మరణాలు జరుగకుండా మెరుగుపరచుకోవాల్సిన వైద్య సేవలపై నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత కారణంగానే ఎక్కువగా ప్రసవాలు ప్రాణంతకంగా మారుతున్నందున గర్భం దాల్చిన మూడవ నెల నుండే వైద్యులు పర్యవేక్షణలో చికిత్స పొందాలని, వారిలో హిమోగ్లోబిన్ శాతం పెరిగేలా మందులు ఇవ్వడంతో పాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.గర్భిణీ స్త్రీలకు బిపి, షుగర్, రక్త పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రావణబాబు, డిసిహెచ్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ హనుమంతరావు, ఐసిడిఎస్ పిడి మనోరంజని, మాతమరణాల కమిటీ మెంబర్ రాధిక రాయుడు, జాతీయ ఆరోగ్యమిషన్ జిల్లా అధికారి డాక్టర్ రత్నమన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

27 లోగా ఐటిఐ కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి తెనాలి

జిల్లాలోని ప్రభుత్వ ,ప్రైవేటు ఐటిఐ కళాశాలలో ప్రవేశాల నిమిత్తం మూడో విడత కౌన్సిలింగ్కు ఈనెల 27 లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. గడువులోగా దరఖాస్తు చేసిన అభ్యర్థులు జిల్లాస్థాయి శిక్షణ కేంద్రంలో గాని, ప్రభుత్వ ఐటిఐ గుంటూరులోగాని సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు ఈనెల 30న జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలల్లో ఉదయం 9 గంటలకు, అలాగే ప్రైవేట్ కళాశాలలో 31న ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్కు హాజరు కవాలని తెలిపారు. వివరాలకు కళాశాల పనివేళలో 9347795839, 9014491772 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

బహుళ అంతస్తుల నిర్మాణంలో

నిబంధనలు పాటించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో బహుళ అంతస్తు నిర్మాణాలు ర్యాంప్‌లు రోడ్డు మీదకు రాకుండా, సెట్ బ్యాక్‌లో ఎటువంటి నిర్మాణాలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. నిబందనలు పాటించని వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబోమని స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ కోదండరామయ్య నగర్, ఉద్యోగనగర్, ఎస్‌విఎన్‌కాలనీ, ఇన్నర్ రింగ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి పట్టణ ప్రణాళిక అధికారులకు తదుపరి అనుమతులపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్‌టిపిలు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారా డిపిఎంఎస్‌లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలు, నిబందనలకు అనుగుణంగా దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపివేయడం జరుగుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్‌గానీ, మాస్టర్ ప్లాన్‌లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబోమని చెప్పారు. సెట్ బ్యాక్ పోర్షన్‌లో, రోడ్డు వైడినింగ్ పోర్షన్‌లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా ఆక్యుపెన్సీ ఇవ్వడం జరగదన్నారు. ర్యాంప్‌లు రోడ్డు మీదకు రాకుండా చూడాలని కోరారు.ప్లాన్ ప్రకారం గ్రీనరీ కేటాయించాలని, రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్‌లు పక్కాగా పనిచేసేలా కనెక్షన్ చేయాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు అశోక్‌కుమార్, అజయ్‌కుమార్, టిపిఎస్ హృదయరాజు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు పరిశీలిస్తున్న కమిషనర్

విద్యార్థి వైద్య ఖర్చులకు రూ.2.38లక్షలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్ : స్థానిక లైన్స్ మాంటిసోరి పాఠశాలలో కొమ్మూరుకు చెందిన విద్యార్థి షేక్ ఖాజా కరీం 6వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఈ విద్యార్థి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆ విద్యార్థి వైద్య ఖర్చుల నిమిత్తం ఆ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యజమాన్యం అందరూ కలిసి 2,38,600 నగదును ఆ విద్యార్థి తాత కరీంకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల గౌరవ అధ్యక్షులు దాసరి శేషగిరిరావు, సెక్రెటరీ కరస్పాండెంట్ ముద్దన నగరాజకుమారి, దాతలు కూనిశెట్టి శ్రావణ్, పొత్తూరు హరి వెంకటకృష్ణ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ జోషి పాల్గొన్నారు.

నగదు పంపిణీ చేస్తున్న దాసరి శేషగిరిరావు తదితరులు

కెఎల్‌యు అధ్యాపకురాలికి ఎన్‌సిసి లెఫ్ట్‌నెంట్ హోదా

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఆంగ్ల విబాగంలో అద్యాపకురాలిగా పనిచేస్తున్న ఎ.పావనికి ఎన్ సిసి ఆంధ్రా 10వ బెటాలియన్‌లో లెప్టినెంట్ హెూదా వచ్చినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో ఎన్ సిసి వారు తనకు గత మూడు నెలలుగా ప్రత్యేక శిక్షణనిచ్చినట్లు తెలిపారు. ఆంధ్రా, తెలంగాణా డైరెక్టర్ రేట్ తరుపున ఆంధ్రప్రదేశ్ నుండి రెండు యూనివర్శిటీల నుండి కేవలం ఇద్దరు మాత్రమే శిక్షణకు ఎంపిక కాగా కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ నుండి తాను ఎంపికయ్యానని అన్నారు. మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, పర్వతారోహణ వంటి పది రకాల అంశాలపై తనకు మిలటరీ ఉన్నతాధికారులతో ప్రత్యక శిక్షణనిచ్చారని అన్నారు. అనంతరం ఎన్ సిసి వారు నిర్వహించిన ఆయా రకాల పరీక్షలలో తాను ఎ గ్రేడు మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో గుంటూరు 10వ ఆంధ్రా బెటాలియన్ తరుపున లెప్టినెంట్ హెూదా కల్పించారని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కెఎల్ యూనివర్శిటీలో 10వ ఆంధ్రా బెటాలియన్ కు కేర్ టేకర్ గా పనిచేస్తున్న పావనిని లెప్టినెంట్ గా ఎన్ సిసి నియమించడం పట్ల వర్శిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. హనుమంతరావు, తదితరులు అభినందించారు.

ప్రజలు భ్రమల్లో లేరు : ధూళిపాళ్ల

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య నియోజకవర్గ ప్రజలను అసత్యాలతో మోసం చేసే కార్యక్రమాలకు తెరలేపారని రానున్న ఎనిమిది లేదా తొమ్మిది నెలల్లో సాదారణ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రజల్ని భ్రమల్లో ముంచి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరేంద్ర కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. గుంటూరు పొన్నూరు రహదారిలోని కొమ్మమూరు కాలువ (బకింగ్ హామ్ కెనాల్)పై బ్రిడ్జి నిర్మాణం కోసం ఈనెల 20న శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వైసిపి ప్రభుత్వ హయాం లోనే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను తామే పూర్తి చేస్తున్నామనే భ్రమలు కల్పించే ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. వాస్తవానికి నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం జి ఓ నంబర్ 93 ద్వారా బ్రిడ్జి నిర్మాణ పనులు ఆమోదించబడ్డాయని చెప్పారు. అప్పటి రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ఈ బ్రిడ్జిని పరిశీలించి, నిర్మాణ ఆవశ్యకత గుర్తించి 2018 ఫిబ్రవరి 23వ తేదీన రూ. 25 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం బెయిలీ బ్రిడ్జి నిర్మాణంతో సహా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. నిర్మాణంలో ఉండగానే ఎన్నికలు రావడం ప్రభుత్వ మారడం జరిగిందని అన్నారు.ఇదే బ్రిడ్జి నిర్మాణం చేస్తామని ఇప్పటి పాలకులు కొత్తగా జీవో తెచ్చారని గుర్తు చేశారు. తాను చేసింది శంకుస్థాపన మాత్రమేనని, ప్రారంభోత్సవం కాదన్న విషయాన్ని రోశయ్య గుర్తిస్తే మంచిదని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు పఠాన్ అహ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు, పఠాన్ ఫిరోజ్ ఖాన్ మరియు ఎద్దు సోంబాబుతదితరులు పాల్గొన్నారు.

ప్లేట్ల పంపిణీలో ఎంఇఒ లక్ష్మీనారాయణ, దిలీప్ రాజా

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి- తెనాలి :మండల పరిధిలోని ఖాజీపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేటులను సినీ దర్శకుడు దిలీప్ రాజా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ దిలీప్ రాజా సామాజిక సేవాదృకృధంతో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కుష్టు రోగులకు, ఎయిడ్స్ బాధితులకు దిలీప్ రాజా సహాయం చేయడంలో నిజమైన మానవత్వం దాగివుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శ్రీధర్ మాట్లాడుతూ తాము కోరిన వెంటనే స్పందించిన దిలీప్ రాజాకు కృతజ్ఞతలు తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సిడిఎంఎ కార్యాలయం వద్ద ఎఐటియుసి ధర్నా

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఔవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్మినెంట్ చేసి మాట నిలుపుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరుతూ మంగళవారం ఎంటిఎంసి పరిధి వడ్డేశ్వరం లోని ఎపి సిడిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు పర్మినెంట్ కార్మికులకు చెల్లించాల్సిన సరెండర్ లీవుల ఎన్ క్యాష్ మెంట్ సత్వరం విడుదల చేయాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ధరలకనుగుణంగా రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాస్, ఉపాధ్యక్షులు కోటమాల్యాద్రి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, ఏఐటీయూసీ జిల్లా నాయుకులు అన్నవరపుప్రభాకర్,నందం బ్రహ్మేశ్వరరావు, హనుమంతరావు, చిన్నిసత్యనారాయణ,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-మంగళగిరి :మంగళగిరి పట్టణంలోని 148, 167 పోలింగ్ కేంద్రాల పరిధిలో మంగళవారం నియోజకవర్గ ఎన్నికల అధికారి కే లలిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. హేమమాలిని మంగళవారం ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సవరణపై సర్వే చేశారు. ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సిపిఐ బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

26న తుళ్లూరులో సభ

ప్రజాశక్తి - తుళ్లూరు : సిపిఐ బస్సు యాత్ర పోస్టర్‌ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మంగళవారం తుళ్లూరు లోని సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి.. అంటూ సిపిఐ అధ్వర్యంలో ఈ నెల 17 నుండి బస్సు యాత్ర జరుగుతోందని చెప్పారు. విశాఖ నుంచి ప్రారంభ మైన యాత్ర సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. 26 న తుళ్లూరులో రైతులతో నిర్వహించే సభకు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముప్పాళ్ళ శివ శంకరరావు, శివాజీ, కాబోతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

అరసం జాతీయ అధ్యక్షులుగా పెనుగొండ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు

అరసం జాతీయ అధ్యక్షులుగా గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. గత మూడ్రోజులుగా మధ్యప్రదేశ్ రాష్ట్రం, జబల్‌పూర్ పట్టణంలో అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం 18వ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా సుఖదేవ్‌సింగ్ శిర్సా మరోసారి ఎన్నికయ్యారు. అలాగే జాతీయ కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం నుండి వేల్పుల నారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ నుండి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, వల్లూరి శివప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపి ప్రతినిధులు పెనుగొండను ఘనంగా సత్కరించారు. తెలుగు రచయితకు అపురూప గౌరవం దక్కిందని ప్రతినిధులు పేర్కొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు సబీనా ఎంపిక



ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 24వ తేదీ నుండి సెప్టెంబర్ మూడో తేదీ వరకు ప్రపంచ సబ్ జూనియర్, జూనియర్ అండ్ జూనియర్ క్లాసిక్ ఎక్యూప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలకు మంగళగిరి పిట్ జోన్‌లో శిక్షణ పొందిన షేక్ సబీనా సబ్ జూనియర్ 84 కేజీలు విభాగంలో ఎంపికైనట్లుగా కోచ్ షేక్ సంధాని మంగళవారం తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి తెనాలి నుండి మంగళగిరి ఫిట్ జోన్ కొచ్చి శిక్షణ పొందినట్లుగా తెలిపారు. రొమేనియా దేశం బయలుదేరి వెళ్లినట్లుగా తెలిపారు.

ఐవోటీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి-గుంటూరు

ఐవోటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్)లో పట్టు సాధించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పర్పుల్ టెక్నాలజీస్ సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ రామకృష్ణ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల లోని ఈసీఈ డిపార్ట్‌మెంట్, పర్పుల్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థులకు 'ఆర్డినో అండ్ ఐవోటీ'లపై రెండ్రోజులపాటు నిర్వహించనున్న వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతూ స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, ఆరోగ్యసేవలు, ఇండస్ట్రియల్ ఐవోటీ, అగ్రికల్చర్, స్మార్ట్ సిటీస్ వంటి రంగాలకు ఈ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఆర్డినో, ఐవోటీ టెక్నాలజీల గురించి చాలా తక్కువ మందికి తెలుసునని, భవిష్యత్‌లో ఈ టెక్నాలజీలు మానవ జీవితంలో ముఖ్యభాగం కానున్నాయని తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఈ టెక్నాలజీ ద్వారా రైతులు ఇంటి వద్ద నుంచే నీటి మోటార్లను కంట్రోల్ చేయవచ్చునన్నారు. ఐవోటీ సహాయం తో ఆరోగ్య రంగంలో సామాన్య ప్రజల ఆరోగ్య పర్యవేక్షణ, రక్తపోటు, హార్ట్ రేటులను మానిటరింగ్ చేయవచ్చునన్నారు. అంతే కాకుండా హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన రోగి కదలికలను కూడా గమనించవచ్చన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల అధిపతులు, పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

హిందూ ఫార్మసీ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

హిందూ ఫార్మసి కళాశాలలో ప్రభాస్ వి కేర్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. హైదరాబాద్, బెంగుళూరులో కన్సల్టెంట్ డాక్టర్ పోస్టులకు నిర్వహించిని ఈ ఇంటర్వ్యూలకు వివిధ కాలేజీల నుండి విద్యార్థులు హాజరయ్యారు. 16 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషణం తెలిపారు. కార్యక్రమానికి ప్రబాస్ వి కేర్ హెల్త్ కేర్ హెచ్ఆర్‌డి ప్రతినిధులు కిరణ్ కుమార్, సుషీల్ పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి వారంలోగా జాబ్ ఆఫర్లు పంపిస్తామని, అలాగే నెలకు రూ.25వేలు జీతం ఇస్తామని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్‌పి.సీతారామయ్య, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్. డి.బ్రహ్మశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో జాప్యాన్ని తగ్గించండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లోని 24 గంటల ల్యాబ్, మానసిక వైద్య విభాగం, లీగల్ ఎయిడ్ సెంటర్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జి చంద్రమోళీశ్వరి సందర్శించారు. 24 గంటల ల్యాబ్ లో అందుతున్న సేవల గురించి రోగుల సహాయకులను ఆమె అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ల్యాబ్ ఫలితాలు అందుతున్నాయని చెప్పారు. లీగల్ ఏయిడ్ సెంటర్ పని విధానం పై ఆమె సంతప్తి వ్యక్తం చేశారు. మాజీ అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ కట్టా కాళిదాసు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి ఎస్ ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, మానసిక వైద్య విభాగం వైద్యులు వి వి కిరణ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

ఆర్‌పిఎఫ్ ఐజి తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఆర్‌పిఎఫ్ పోలీసు సేషన్‌ను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆరోమా సింగ్ మంగళవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆమె గుంటూరు వచ్చారు. రైల్వేలో భద్రతపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా గుంటూ రు జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్ ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేశారు. పలు అంశాలపై చర్చించారు.

ఏపీ ఎస్ఆర్ఎంలో ఫ్రెషర్స్‌డే సందడి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉడాన్ పేరిట ఫ్రెషర్స్ డే కార్యక్రమం సందడిగా జరిగింది. 2023-24 విద్యా సంవత్సరం బీటెక్ ఇంజినీరింగ్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా ప్రారంభించారు. యూనివర్సిటీలోని వివిధ కోర్సులు, ఆయా విభాగాల అధిపతులను పరిచయం చేసి నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అందించే దిశగా ఏపీ ఎస్ఆర్ఎంను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఇక్కడ విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు లభ్యమవతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలనీ, టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని హాజరైన వక్తలు పేర్కొన్నారు. ఐఐటీ రూర్కీ ప్రొఫెసర్ ఆచార్య వినయ్ నంగియా, నెక్టార్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ దువా, ఇన్ఫోటెక్నిక్స్ గ్రూప్ ఫౌండర్ సంజీవ్ భవానీ తదితరులు విద్యార్థులకు అవసరమైన పారిశ్రామిక అవసరాలు, నూతన సజనల గురించి వివరించారు. మాజీ ఐఏఎస్ అధికారి వివేక్ ఆత్రే స్ఫూర్తి, సమైక్యత, సజనాత్మకతల గురించి వివరించి విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు. కుమార్ అరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్‌కు బెస్ట్ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు

ప్రజాశక్తి-తాడేపల్లి

దేశంలోని పురాతన అపెక్స్ ఛాంబర్ అసోసియేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఇన్నోవేషన్ అండ్ సస్టైనబుల్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఆరోగ్య రంగాన్ని మెరుగుపరచడం భవిష్యత్తులో ఆరోగ్య సంరక్షణ అనే అంశంపై ఆగస్టులో న్యూఢిల్లీలో జరిగిన రెండో హెల్త్‌కేర్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2023 కార్యక్రమంలో మణిపాల్ హాస్పిటల్ ప్రతిష్టాత్మక 'బెస్ట్ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్' అవార్డును అందుకుంది. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడితో పాటు రామాంజనేయరెడ్డి (హెచ్‌ఒడి ఫైనాన్స్), శ్రీదేవి (హెడ్‌ఒడి బిల్లింగ్), శ్రీరామ్ చక్రవర్తి (హెచ్‌ఒడి మార్కెటింగ్) అవార్డును అందు కున్నారు. ఆవిష్కరణ, స్థిరమైన అభివృద్ధి ద్వారా భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' విభాగంలో మొదటి మూడు స్థానాల్లో మణిపాల్ ఆసుపత్రి ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ అసోచామ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలో మణిపాల్ ఆస్పత్రి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమ న్నారు. ఈ అవార్డు హాస్పిటల్ వైద్యనిపుణులు, సిబ్బంది అలుపెరుగని సేవలకు గుర్తింపు అని అన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా నిర్వహించడానికి శిక్షణ పొందిన నిపుణులు 24 గంటలూ తమ వద్ద అందు బాటులో ఉన్నారన్నారు. అత్యాధునిక రోగ నిర్ధారణ పద్ధతులు, చికిత్స ప్రక్రియలు, అత్యున్నత ప్రమాణాలుతో రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో ఎస్.కె.మస్తాన్‌వలి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి భవన నిర్మాణ కార్మికులకు ద్రోహం చేస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ బీమాను కార్మికులందరికీ వర్తింప చేయాలని కోరారు. పనిలో ప్రమాదాలు జరుగుతున్నప్పుడు బీమా లేకపోవటం వల్ల కార్మికుని కుటుంబాలు చితికి పోతున్నాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవటానికి 60 రోజుల నుండి 30 రోజులకు తగ్గించటం వల్ల అర్హులు సంక్షేమ పథకాల లబ్ది పొందలేకపోతున్నారని చెప్పారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి తీసుకున్న రూ.1200 కోట్లను తిరిగి బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లెమ్‌లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐక్య పోరాటాల ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సమీర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.భాషా, చింతల శ్రీను, తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ